18వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్



**పెరవలి,మేజర్‌న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న 27మంది బాధితులకు రూ.29,50,630.00లను ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను మార్చి 31వ తేదీ సోమవారం మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఉసులుమర్రు గ్రామానికి చెందిన అడబాల బ్రహ్మానందంకి రూ.2,19,320లు పుల్లా సత్యవతి గారికి రూ.1,62,000లు చెక్కులు మంత్రి అందజేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పెప్పర రవికుమార్, జిల్లా కార్యదర్శి తుల చినబాబు, నీటి సంఘం అధ్యక్షుడు పుల్ల ఆదిశేఖర్,జనసేననాయకులు దినేష్ కుమార్, పెరవలి మండల తెదేపా అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ ఇతర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### - రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శిరీష





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. అడ్డతీగల మండలంలో డి రామవరం నుంచి వీరంపాలెం గ్రామం వరకు 3.2 కిలోమీటర్ల రోడ్డుకు 2.47 కోట్ల రూపాయలతో చేపడుతున్న తారు రోడ్డు పనులకు రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ దంపతులు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ రాష్ట్రం ప్రగతి పథంలో నడవాలన్నా ప్రతి పల్లెఅభివృద్ధి చెందాలన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే రాష్ట్రం ప్రగతిపథంపై నడుస్తుందని, ఇక ముందు రంపచోడవరం నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కూటమి ప్రభుత్వానికి కొత్త పనులను గుర్తించి నివేదికలు పంపేమన్నారు. అనుమతులు రాగానే మరింత అభివృద్ధి పథంలో నియోజకవర్గం నడుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డి.రామవరం గ్రామంలో పార్టీ కార్యకర్తలువెంకటరమణ, ఎస్.నాగమణి కుటుంబాలకు ఎమ్మెల్యే దంపతులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జర్తా వెంకటరమణారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి, బిజెపి పార్టీ ప్రెసిడెంట్ రాజబాబు, బాలయోగి, జనసేన నాయకులు రాజేంద్ర,స్థానిక సర్పంచ్,ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## వెంకన్న కళ్యాణోత్సవాలపై మంత్రికి ఆహ్వానం

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఈనెల 7నుండి13వరకు జరగనున్న కళ్యాణోత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికను సోమవారం మంత్రి రామ్‌నారాయణ రెడ్డికి డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్‌రావు అందించారు. ఈసందర్భంగా ఆయనకు వేద పండితులు ఆశీర్వచనం గావించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉత్సవాలకు విచ్చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండాచూడాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. సిబ్బంది అంతా సమన్వయంతో వ్యవహరించి ఉత్సవాలను జయప్రదం చేయాలి అన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి - కమిషనర్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ పట్టణములో రేపు ఉదయం 6:30 గంటల నుండి ఫించన్ పంపిణీ ప్రారంభం కానుంది. ఈనెల 30,31 తేదీల్లో ప్రభుత్వ సెలవులు, ఏప్రిల్ 1న బ్యాంకు వార్షిక ముగింపు రోజు అయినందున శనివారం నాడే సంబంధిత బ్యాంకు శాఖలలో పెన్షన్ నగదును సచివాలయ సిబ్బంది విత్‌డ్రా చేసియున్నారు.కాకినాడ పట్టణము లో గల 29,396 ఫించన్ దారులకు సుమారు 12 కోట్ల ఫించన్ నగదు వితరణ జరగనుంది. ఈ నెల నుండి పెన్షన్ డిస్బర్స్‌మెంట్ మొబైల్ అప్లికేషన్‌లో ముఖ్యమంతి ఆడియో సందేశం (20సెకన్లు) ప్రవేశపెట్టబడింది. పెన్షనర్లకు పెన్షన్ పంపిణీ చేస్తున్నప్పుడు, పెన్షన్ డిస్బర్స్‌మెంట్ ఫంక్షనరీలు పెన్షనర్లకు శుభాకాంక్షలు తెలియజేయాలి.



పెన్షనర్ల సంతృప్తి స్థాయిని మెరుగుపరచడానికి, పంపిణీ ప్రక్రియలో పెన్షనర్ల కోసం ఆడియో సందేశం ప్లేచేయాలి. పెన్షన్ పంపిణీ కార్యనిర్వాహకు లందరూ పైన పేర్కొన్న సూచనలను పాటించాలని, పెన్షనర్లు పూర్తిగా సంతృప్తి చెందేలా పెన్షన్లను పంపిణీ చేయాలని కమీషనర్ సిబ్బందిని ఆదేశించారు. అదే విధంగా పెన్షనర్ల ఇంటి వద్దనే ఫించన్లు బట్వాడా చేయాలని కమీషనర్ అన్నారు. సమీప ప్రదేశంలో లేదా సచివాలయం వద్ద ఫించన్ బట్వాడా చేయరాద న్నారు. చాలా మంది పెన్షనర్లకు మొదటి రోజున పంపిణీ చేయాలని, మిగిలిపోయిన పెన్షన్లు రెండో రోజున అంటే ఏప్రిల్ 2న పంపిణీ చేయాలని కమీషనర్ సూచించారు.

## నారాయణరెడ్డి సేవలు అభినందనీయం..

### -శారదా సంగీత కళానికేతన్ ఆధ్వర్యంలో నారాయణ రెడ్డి దంపతులకు ఘన సన్మానం- ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి,మేజర్‌న్యూస్ :** సమాజ సేవచేయాలనే కాంక్షతో గ్రామభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్న ద్వారంపూడి నారాయణరెడ్డి అభినందనీయులని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణరెడ్డి కొని యాడారు. శారదా సంగీత కళానికేతన్ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారావేత్త, సేవాతత్పరుడు,పొలమూరు గ్రామాభివృద్ధిలోను,దైవ సంబంధిత కార్యక్రమాల్లోనూ తనదైన ముద్ర వేసుకున్న ద్వారంపూడి నారాయణరెడ్డి శ్రీమతి మాణిక్యందంపతులకు ఎమ్మెల్యే రామకృష్ణరెడ్డి శ్రీమతి మహాలక్ష్మి దంపతుల చేతుల మీదుగా సన్మానించారు. తాను జన్మించిన గ్రామ అభివృద్ధికి అన్ని విధాలా సహాయంఅందిస్తూ,సామాజిక సేవ కార్యక్రమాలు ద్వారా నారాయణరెడ్డి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు స్ఫూర్తి దాయకంగా ఉండే నాటక కళా రంగాలను ప్రోత్సహించవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే అన్నారు.



మూలా రెడ్డి కళాపరిషత్‌కు పూర్వపువైభవం తీసుకొ స్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రతిఒక్కరూ సమాజసేవలో భాగస్వాములు కావాలని అయన కోరారు. సరదా సంగీత కళానికేతన్ అధ్యక్షులు తమలంపూడి సుబ్బారెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యాపారవేత్తలు సబ్బెళ్ళ అమ్మిరెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,సేవ

- తరువాయి 2లో..

# మడికి అంతరాష్ట్ర కూరగాయల మార్కెట్ సమయాలు మార్పు



**- ఉదయం 5 గంటలకు, మధ్యాహ్నం ఒంటి గంటకు**

**- ఏప్రిల్ 1 నుంచి అమలు**

**ఆలమూరు, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి నాలుగు లైన్ల జాతీయ రహదారి చెంతనున్న అంతర్రాష్ట్ర కూరగాయల మార్కెట్ వేళలను మార్పు చేసినట్లు ఆ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పాలూరి సత్తిబాబు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి ఈ మార్కెట్లో కొనుగోలు అమ్మకాలు జరుగుతాయి. అలాగే మధ్యాహ్నం ఒంటిగంట నుంచి తిరిగి మార్కెట్ ప్రారంభం అవుతుంది. రోజుకు రెండు సార్లు ఈ మార్కెట్ నిర్వహించబడుతుంది. ఈ మారిన వేళలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని సత్తిబాబు తెలిపారు. ఈ వేళలు పాటించకుండా రైతులు లేదా వ్యాపారాలు మార్కెట్లో అమ్మకాలు,కొనుగోలు చేస్తే రూ.2 వేలు జరిమానా విధిస్తున్నట్లు వారు హెచ్చరించారు. ఇప్పటివరకు ఈ మార్కెట్లో వేలాపాల లేకపోవడం వల్ల అటు రైతులకు ఇటు కొనుగోలుదారులకు సమన్వయం కుదరక ఇరువురికి నష్టం వాటిల్లుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన మార్కెట్ కమిటీ వారు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ మార్కెట్ కు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కూరగాయలను రైతులు తీసుకొస్తారు. అలాగే వీటికి కొనే వ్యాపారస్తులు కూడా వివిధ జిల్లాలు, దూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తుంటారు. ఖచ్చితమైన సమయాలు ఇప్పటివరకు పాటించకపోవడం వల్ల రైతుల ఎప్పుడు కూరగాయలు తేవాలో కొనుగోలుదారులు ఎప్పుడు రావాలో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. అందుకనే ఈ సమయాలను నిర్ణయించామని ఆ సమయాల్లోనే అమ్మకాలు కొనుగోలు జరుగుతాయని మార్కెట్ కమిటీ అధ్యక్షులు సత్తిబాబు వివరించారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులు, వ్యాపారస్తులు ఈ మారిన వేళలను గుర్తించాలని ఆయన సూచించారు.

# అన్నవరం దేవస్థానానికి 85 స్టెయిన్‌లెస్ స్టీల్ డస్ట్ బిన్స్





**- గేల్ ఇండియా లిమిటెడ్ విరాళం**

**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానంకు గెయిల్ ఇండియా లిమిటెడ్ రాజమహేంద్రవరం వారు రూ. 17,99,382.00 విలువైన 85 స్టెయిన్‌లెస్ స్టీల్ డస్ట్ బిన్స్ (ట్విన్ బిన్స్) స్టాండ్లతో సహా విరాళంగా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కె.వి.ఎస్. రావు చీఫ్ జనరల్ మేనేజర్ గెయిల్ రాజమండ్రి, కె.బి.నారాయణ జనరల్ మేనేజర్ గెయిల్ రాజమండ్రి, రాజన్ కరతిస్వరన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ గెయిల్ రాజమండ్రి, ప్రభాకర్ దీవీఛీఫ్ మేనేజర్ (హెచ్.ఆర్) గెయిల్ రాజమండ్రి, వై.వి.ఎస్.మూర్తి, మేనేజర్ (హెచ్.ఆర్) గెయిల్ రాజమండ్రి, ఎన్.ఎస్.ఎస్. శర్మ, మాజీ మేనేజర్ (హెచ్.ఆర్) గెయిల్ రాజమండ్రి వారు శ్రీ వీర వెంకటసత్యనారాయణస్వామివారి దేవ స్థానముకు విరాళంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావుకి అందజేశారు.

కార్యనిర్వాహణాధికారి మరియు దేవస్థానం సిబ్బంది దాతలను అభినందించి వారికి స్వామివారి దర్శనం మరియు వేద పండితులుచే వేద ఆశీర్వచనం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.



## మంగళవారం యధావిధిగా టెన్త్ సోషల్ పరీక్ష

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 1 మంగళవారం 10వ తరగతి సోషల్ పరీక్ష యధావిధిగానిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు తెలిపారు.ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్ష జరుగుతుంది అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు గమనించి పరీక్షకు అరగంట ముందు పంపించాలన్నారు. మంగళవారం ఆప్షన్ హాలిడే ఉన్న 10వ తరగతి పరీక్ష మాత్రం జరుగుతుందన్నారు.

# ప్రజాక్షేత్రంలో గెలవకుండా బిజెపి ఎంపీపీ ఎలా అవుతారు

**- మాజీ ఎమ్మెల్యే సత్తి**



**అనపర్తి, మేజర్‌న్యూస్ :** ప్రజాక్షేత్రంలో బిజెపి పార్టీ సింబల్ తో గెలవకుండా వైఎస్ఆర్సిపి తరపున పోటీ చేసి పార్టీ మారినంత మాత్రాన బిజెపి ఎంపీపీ ఎలా అవుతారని అనపర్తిమాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో సూర్యనారాయణ రెడ్డి మాట్లా డుతూ వైఎస్ఆర్సిపి తరపున గెలిచిన ఎంపీటీసీలను, ఇతర ప్రజాప్రతినిధులను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు ప్రలోభాలు బెదిరింపులతో లొంగదీసుకుని వైఎస్ఆర్‌సిపి సింబల్‌పై గెలిచిన ఎంపీటీసీ మండల పరిషత్ అధ్యక్షురాలు అయితే రాష్ట్రంలో బిజెపి గెలిచిన మొట్టమొదటిమండల పరిషత్ పీఠంగా గొప్పలు చెప్పుకుంటూ ప్రచారం చేస్తున్నారని,అసలు బిక్కవోలు మండల పరిషత్ లో బి జె పి కమలం గుర్తుపై గెలిచిన ఒక్క ఎంపీటీసీ కూడా లేరని, అటువంటిది బిజెపి ఎంపిపి ఎలా గెలిచినట్టు అని అన్నారు. ఎన్డీఏ నాయకులు పరిస్థితి చూస్తుంటే ఎవరికో పుట్టిన బిడ్డను బిజెపి బిడ్డగా చెప్పుకుంటూ సాక్ష్యాత్తు రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి కికూడా స్థానిక ఎమ్మెల్యే తప్పుడు సమాచారం అందిస్తున్నారని, మండల పరిషత్‌లో మెజార్టీ ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి సింబల్ పై గెలిచిన వారే అని, పార్టీ ఫిరాయించేవారిని ముందుగా వైసిపి పార్టీకి, పదవికి రాజీనామా చేయించి బిజెపి సింబల్ పై గెలిపించుకుని అప్పుడు మండల పీఠాన్ని గెలుచుకుని ఉంటే అది నైతికంగా ఉండేదని అన్నారు.

## నారాయణరెడ్డి సేవలు భినందనీయం..

మొదటిపేజి తరువాయి

చేయాలనే తపనతో నారాయణ రెడ్డి చేస్తున్న కృషిస్ఫూర్తిద యాకమన్నారు. గ్రామాభి వృద్ధి, ఆధ్యాత్మిక, సమాజసేవరంగాల్లో నారాయణరెడ్డి ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని వారు కొనియాడారు.ఈకార్యక్రమంలో శ్రీఅల్లూరి సీతారామ రాజు స్మారక కళావేదిక అధ్యక్షులు కర్రి అచ్యుత రామారెడ్డి,తెలుగుదేశంపార్టీ గ్రామఅధ్యక్షులు ద్వారం పూడి ఈశ్వర్‌రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు సత్తి దేవానంద రెడ్డి(బాబా), పాలమూరు హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ వాసంశెట్టి నాగేశ్వరరావు, పూర్వపు ఎంపీటీసీ కొవ్వూరు వెంకటరెడ్డి, తెలుగుదేశంపార్టీ నాయకులు సత్తి సత్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు నీలం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# రెండు రోజులలో 12 రిజిస్ట్రేషన్లు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఒక ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా ఉగాది, రంజాన్ నేపథ్యంలో ఆది, సోమవారాలు సెలవు అయినా పనిచేయాలని ప్రభుత్వం, జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.30 వరకు విధులు నిర్వహించడం జరిగిందని, ఆదివారం 1, సోమవారం 11 రిజిస్ట్రేషన్లు జరిగినట్లు పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ పి.విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏవో మధులత, సిబ్బంది, పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణ కోరుతూ మల్లవరంలో ర్యాలీ



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 25న రాజమండ్రిలో మృతి చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణం పై పలుఅనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, హైకోర్టు జడ్జిచే విచారణ జరిపించాలని కోరుతూ మండలంలోని మల్లవరం గ్రామంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం రాత్రి క్రైస్తవ సంఘాలు, అంబేద్కర్ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు క్రైస్తవ పెద్దలు మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొంతమంది మతోన్మాద శక్తులు క్రైస్తవులపై దాడులు చేస్తున్నారని ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నో వేల మందిని తన ఉపన్యాసాలతోమంచి వ్యక్తులుగా తయారుచేసిన పాస్టర్ ప్రవీణ్ మృతి చెందటం బాధాకరమన్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తే పలు అనుమానాలు వస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై లోతైన దర్యాప్తు చేయాలని వారు కోరారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వస్తున్నాయని, ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి పాస్టర్ ప్రవీణ్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొని పాస్టర్ కుటుంబానికి న్యాయం చేయాలని, నిజాలను వెల్లడించాలని నినాదాలు చేశారు.

## కోడి వ్యర్థాలు సరఫరా చేస్తున్న వాహనం సీజ్

**పెదపాడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు డీఎస్పి కెవివిఎన్ వి ప్రసాద్,పెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఆదేశాలపై పెదపాడు ఎస్ఐ కట్టా శారదా సతీష్ పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి వ్యర్థాలు అక్రమ రవాణాపై దృష్టి పెట్టారు. సోమవారం ఉదయం ఎస్ఐకి రాబడిన సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహించారు. పెరికిడు రోడ్ భారత్ బెంజ్ ఎపి 39 టిజెడ్ 5455 వాహనంలో కోడి వ్యర్థాలు కలిగి ఉన్న లారీని సీజ్ చేశారు. వాహన డ్రైవర్,వాహన యజమాని,చేపల చెరువు యజమాని పై కేసును నమోదు చేసి కోడి వ్యర్థాలను ధ్వంసం చేయడం జరిగిందని ఎస్ఐ శారద సతీష్ తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ ప్రార్ధన



**కాకినాడ,మేజర్న్యూస్ :** పవిత్రమైన రంజాన్ పర్వదినాన ఈద్గా మైదానంలో ముస్లింల రంజాన్ ప్రార్ధన భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కాకినాడ పిఠాపురం రోడ్డులో ఈద్గా మైదానంలో రంజాన్ సందర్భంగా ఉదయం 8 గంటలకు ముస్లిం సోదరులు ఈద్నమాజ్ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు విచ్చేసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈద్ ప్రార్ధనలను కాకినాడ మెయిన్ రోడ్డులో గల జామియా మసీదు ఇమామ్ అబ్దుల్ రజాక్ రిజ్వీ ఈద్ నమాజ్ నిర్వహించారు. ఈద్ నమాజ్ను నిర్వహించిన ఇమామ్ అబ్దుల్ రజాక్ రిజ్వీని నూరానీ జమాల్ శేర్ తనయుడు బేర్ తరపున నూరానీ కమిటి సభ్యులు రెహ్మాన్ ఖాన్, లాతీఫీ ఖాన్లు ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ముస్లింలకు ఎమ్మెల్యే లేరని భావన ఉండటం సహజమే అని, కాని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి ఒడబాబు ముస్లింల ఎమ్మెల్యేగా పనిచేయడం జరుగుతుందని ఆయన ముస్లింలకు భరోసా ఇచ్చారు. కేంద్రం తీసుకొని వస్తున్న వక్ఫ్ బోర్డు సవరణ చట్టంను కాకినాడ ముస్లింలందరూ వ్యతిరేకిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆయుడు దృష్టికి తీసుకొని వెళ్తానన్నారు. అనంతరంపెద్ద మసీద్ మత పెద్ద ఇమాం అబ్దుల్ రజాక్ రజ్వీ మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ గారి అడుగు జాడల్లో నడవాలని బోధించారు మరియు హిందూ, ముస్లిములు అన్నతమ్ముళ్ళ లాగా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. పవిత్ర రంజాన్ మాసంలో సామూహిక ప్రార్ధనలు చేయడంతో ఐక్యత పెరగడంతో పాటు ఆధ్యాత్మికత వల్ల సన్మార్గం అలవాడి చెడు అలవాటులకు దూరం అవుతారని నెల రోజులు ఆధ్యాత్మిక మార్గంలో గాడపడంతో మంచి నడవకడితో జీవించడం సాధ్యం అవుతుందని అంతేకాక రంజాన్ నెలలో కఠోర ఉపవాస దీక్షలు చేస్తూ ఇఫ్తార్ విందుల్లోపాల్గొంటారని, ఇతర మతాల వారిని సైతం ఆహ్వానిస్తారని ఇలా చేయటం వల్ల సోదరభావం పెంపొంది శాంతియుత సమాజం స్థాపన సాధ్యం అవుతుందని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జామియా మసీదు ధ్యక్షులు ఎస్.ఏజాజుద్దీన్, ప్రముఖ న్యాయవాదులు ఎస్కె మొహిద్దీన్, జవహర్ ఆలీ, ప్రముఖ వ్యాపారవేత్తలు లీషా, బషీర్, టిడిపి మైనారీటి సెల్ నగర అధ్యక్షులు ఎస్కె రహీం, నాయకులు తాజుద్దీన్, అన్సరీ, సయ్యద్, ఖాన్, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.


# సేవా స్ఫూర్తికి నిదర్శనం బడే వేంకట కృష్ణ



**కాకినాడ,మేజర్న్యూస్ :** సేవా స్ఫూర్తికి నిదర్శనంగా బడే వేంకట కృష్ణ ఆదర్శప్రాయం గా నిలుస్తారని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ తోట సుధీర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక జగన్నాధపురం 17వ డివిజన్లో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి బడే వేంకట కృష్ణ జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్ని ఉచిత వైద్య శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ, ప్రజా సేవా సిద్ధాంత లక్ష్యాయాలతో ముందుకు సాగుతున్న జనసేన పార్టీకి బడే వేంకటకృష్ణ లాంటి నిశ్వార్ధ సేవలు అందించే నాయకులు కలిగి ఉండడడం పార్టీకి మరింత ఉన్నతమైన కీర్తిని సంపాదించి పెడుతుందని తెలిపారు. ప్రతీ పుట్టినరోజు పండుగకు ఏదో రకమైన ప్రజల ఉపయోగంఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.

ఈ జన్మదిన వేడుకుల్లో నగరంలో సుప్రసిద్ద ఆసుపత్రిలకు సంబంధించిన వైద్యుల బృందం ఉచితంగా పేదలకు అన్నిరకాల ఆరోగ్యపరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని చైర్మన్ సుదీర్ పేర్కొన్నారు. అలాగే ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వనమాడి ఉమాశంకర్, సూపర్ బజారు చైర్మన్ పెస్సంగి ఆదినారాయణ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ చిట్ల కిరణ్ ఈ ఉచిత వైద్య శిబిరాలను పర్యవేక్షణ చేసారు.

# కుల మతాలకతీతంగా జీవిద్దాం



**– కాకినాడ క్రైస్తవ సమాజం**

**కాకినాడ,మేజర్న్యూస్ :** ప్రముఖ సువార్తికులు, క్రీస్తు ప్రేమ ప్రబోధకులు బ్రదర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా కాకినాడ క్రైస్తవ సమాజం సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు సమన్వయంతో సోమవారం ఉదయం కాకినాడ భానుగుడి జంక్షన్ నుంచి కొండయ్యపాలెం ముత్తా గోపాలకృష్ణ వారధి మీదుగా కలెక్టర్ కార్యాలయానికి "శాంతి ర్యాలీ" చేసారు. ఈ సందర్భంగా సివైఎఫ్ అడ్వైజర్ బిషప్ రెడ్డి జ్యోతి కుమార్, సి.వై.ఎఫ్ మూర్తి రాజు, బిషప్ జోసఫ్ బెన్ని మాట్లాడుతూ "ప్రతీకారం వద్దు – ప్రేమతత్వమే ముద్దు" అని మృతుని కుటుంబానికి ధైర్యం కోసం, సమాజానికి రక్షణ కోసం, శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు దూసర్లపూడి రమణ రాజు, సిపిఎం నాయకులు పలివెల వీరబాబు, శేష బాబ్జీ సంఘీభావం ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు మోసా అబ్రహం, పరిమి ఐజాక్, కె.జాన్ ప్రసాద్, ఎస్.సామ్యూల్, దొమ్మేటి సాగర్, కె.మోసెస్ కుమార్, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు రిక్కి గూటం, సిటీ పాస్టర్స్ ఫెలోషిప్, సిటీ సబర్బన్, సీ షోర్, కోస్టల్, సివైఎఫ్ నాయకులు దూదిపాల్ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ మాజీ డైరెక్టర్ జంగా గగారిన్, విజయ భాస్కర్, మచ్చా బుజ్జిబాబు, కొమ్ము రాజు, ట్రస్ట్ శ్రీనివాస్, ఎన్.సి.సి నాయకులు, సివైఎఫ్ జిల్లా నాయకులు మాసా సుధీర్ సన్నీ, ప్రవీణ్, జీవన్, వివిధ ప్రాంతాల పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు, సంఘస్తులు పాల్గొన్నారు.

## ముస్లిం పెద్దలకు స్వీట్స్ పంచిన మండపాక దుర్గాప్రసాద్



కాకినాడ, మేజర్ న్యూస్ : ముస్లిం సోదరులు ప్రతి ఏటా నెలరోజులు పాటు ఉపవాస దీక్షలు చేపట్టి రోజుకు అయిదు సార్లు నమాజ్ నిర్వహించి సంపాదనలో తోటి వారికి ఆర్థిక సహాయం చేసి రంజాన్ పండుగ ను నిర్వహించుకోవడం ఆదర్శనీయమని 21వ డివిజన్ జనసేన పార్టీ ఇన్చార్జ్ మండపాక దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా స్థానిక జగన్నాదపురంలో గల మక్కా మస్జిద్ నందు కమిటీ పెద్దలను కలసి వారికీ స్వీట్స్ పంచి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండపాక మాట్లాడుతూ కుల మత వర్ణ వర్గ భాష ప్రాంతం ఏదైనా వివిధ మతాలు పరస్పర గౌరవ భావంతో మెలిగి విశ్వమానవ శాంతికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కాజా మొహిద్దిన్, వైస్ ప్రెసిడెంట్ షేక్ అన్వర్, సెక్రెటరీ హరీష్ షేక్ మొహిద్దిన్, జాయింట్ సెక్రెటరీ సయ్యద్ షాకీర్, ముస్లిం పెద్దలు, జన సైనికులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలతో అగచాట్లు



**కాకినాడ,మేజర్న్యూస్ :** కాకినాడ సూర్యనారాయణ పురం రైల్వే గేటు దగ్గర రోడ్డు మీద కంకర ఇసుక ఐరన్ ఇష్టారాజ్యంగా వదిలేసిన తీరుగా నగరంలో అక్రమ కట్టడాల నిర్మాణం జోరుగా సాగుతున్నదని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. ప్రజలకు పాదచారులకు వాహనదారులకు ఇబ్బంది కలిగే విధంగా నిర్మాణాలు జరగడానికి గల ప్రధాన కారణం కాకినాడ కార్పొరేషన్ సిటీ ప్లానింగ్ విభాగ అధికారుల నిర్లక్ష్యం వలన అగచాట్లు ఏర్పడుతున్నాయి. మాఫీయా టీమ్ నిర్వహణ వలన జోరుగా అక్రమ భవంతులు ఏర్పడు తున్నాయన్నారు. సమీక్షలు, అజమాయిషీ, సస్పెన్షన్ మెమో వంటి చర్యలు శూన్యం కావడం వలన లెక్కచేయని పరిస్థితి కార్పొరేషన్లో వుందన్నారు. ఫ్లెక్స్ ఫ్రీ సిటీ నిర్వహణలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు అమలు చేయడంలో విఫలం చెందిన అధికారులపై ఎటువంటి చర్యలు లేకపోవడం తగదన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం,మేజర్న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం అమలాపురంకు చెందిన పచ్చిగోళ్ళ నాగ వెంకటకృష్ణ సుబ్బారావు, ఇందిరా కుమారి దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందించారు.

వీరికి ఆలయ అర్చక బృందం ఆలయం మర్యాదలతో స్వాగతంపలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్‌రావు, సూపర్నెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.

# సమాజానికి సుహృద్ ట్రస్ట్‌చే ఆధ్యాత్మిక, ఆరోగ్యసేవలు - పం.గరిమెళ్ళ





కాకినాడ,మేజర్‌న్యూస్ : సుహృద్ చారిటబుల్ ట్రస్ట్ మరియు శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక డైరీఫారం సెంటర్ వద్ద ఉన్న రాజీవ్ గృహకల్ప ప్రాంతంలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు పూజ్యం నాగేంద్ర శర్మ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ట్రస్ట్ చైర్మన్ పండితులు గరిమెళ్ళ లక్ష్మీనారాయణ శర్మ అధ్యక్షతన పంచాంగ శ్రవణ అత్యంత వైభవంగా భక్త జన సందోహంతో జరిగింది.

ప్రతి ఒక్కరూ తమ తమ రాశి ఫలితాలను సవివరంగా వివరించడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. గరిమెళ్ళ మట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో సమాజానికి ఆధ్యాత్మిక మరియు ఆరోగ్య సేవలు అందించ దలిచామని అన్నారు. ఇప్పటికే మందులను ఉచితంగా అందచేస్తున్నామని వివరించారు. సుహృద్ సమాజానికి మంచి కార్యక్రమాలు చేయాలన్న మాట తనతో పలుమార్లు అన్న విషయాన్ని గుర్తుచేసుకుంటూ ఆమాటలను వాస్తవరూపంలో అమలుచేస్తున్నామని గరిమెళ్ళ చెమ్మగిల్లిన నేత్రాలతో అన్నారు. సమాఖ్య సేవా సంఘం ముఖ్య సలహాదారులు నాగ మహాశయ పర్యవేక్షణలో వేద స్వస్తి కార్యక్రమం సుమారు గంటపాటు వేద పండితులచే నిర్వహించడమేకాక పాల్గొన్న భక్తులందరికీ వేదాశీర్వచనం చేస్తూ మంత్రాక్షతలను పండితులు పూజ్యం నాగేంద్రశర్మచే అందరి శిరస్సుపైన వేసి విశ్వావసు నామ సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని అభిలాషించారు. అనంతరం వేద పండితుల అందరిని నూతన వస్త్రాలతో పూజ్యం నాగేంద్ర శర్మ ఘనంగా సత్కరించారు.సమావేశానికి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఉగాది పర్వదినాన ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించడమే గొప్ప విషయమని అన్నారు. రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో నివసిస్తున్న అందరికీ ఆధ్యాత్మిక వాతావరణ కల్పనతో పాటు భక్తులందరినీ భాగస్వామ్యం చేయడం అభినందనీయమని నాగేంద్ర శర్మను కొనియాడారు. ఉగాది పర్వదినాన ఎంతో ఆధ్యాత్మిక కార్యక్రమాల పని ఒత్తిడిలో ఉన్నప్పటికీ వేద పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొని వేద స్వస్తి కార్యక్రమాన్ని నిర్వహించడమే కాక భక్తులందరినీ ఆశీర్వదించడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. చిరంజీవి సుహృద్ సంస్మరణార్థం పేద బ్రాహ్మణులను సత్కరించి వారందరికీ స్వయం పాకాలను అందజేశారు. వేద పండితులకు బ్రాహ్మణులకు నూతన పంచాంగాలను పండితులు గరిమెళ్ళ లక్ష్మీనారాయణ శర్మ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సమాఖ్య కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ పరుశురామ్ మాట్లాడుతూ ఉగాది పర్వదినాన ఎంత మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల అభినందిస్తూ త్వరలో బ్లూ రైన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ శుభశేఖర రెడ్డి సారధ్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించాలన్న ఆలోచన కలిగిందని చెప్పారు. పూజ్యం నాగేంద్ర శర్మ స్వీయ పర్యవేక్షణలో వైద్య శిబిరం ఎప్పుడు నిర్వహించేది ప్రకటించబడుతుందని, ఈ ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

వేద పండితులు, బ్రాహ్మణులు, భక్తులు అధిక సంఖ్యలో ఉగాది వేడుకల్లో పాల్గొనడం అభినందనీయమని చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులకు మరియు శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమావేశ సేవా సంఘం కార్యవర్గ సభ్యుల సహాయ సహకారాలతో ఉగాది వేడుకలు విజయవంతంగా నిర్వహించడం పట్ల డాక్టర్ పరుశురామ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు తనికెళ్ళ రాంబాబు, బ్లూ రైన్ హాస్పిటల్ అధికారి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు కడియాల సత్యనారాయణమూర్తి, కోశాధికారి కప్పగంతుల సాయిరాం శర్మ, కార్యవర్గ సభ్యులు ఈరంకి గోపాలకృష్ణ, కొంపెల్ల వెంకట సుబ్బారావు, ఆకెళ్ళ బాలసుబ్రహ్మణ్యం, వడిపతి రాజేశ్వరరావుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వీరందరికీ ఉగాది ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# శ్రీ సత్యదేవుని దర్శించుకున్న మంత్రులు నారాయణ, గంటా శ్రీనివాసరావు



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి దర్శనార్థం మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, మాజీ విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు విచ్చేశారు. ముందుగా అధికారులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.

అనంతరం శ్రీస్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేత పండితులు వేద ఆశీర్వచనం అందించగా దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు, చైర్మన్ హైవే రోహిత్ శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

# భారతజాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన రంజాన్

**- పౌర సంక్షేమ సంఘం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ముస్లిం సోదరులు తరతరాలుగా ప్రతి ఏటా నెలరోజులు పాటు ఉపవాస దీక్షలు చేపట్టి రోజుకు అయిదు సార్లు నమాజ్ నిర్వహించి సంపాదనలో తోటివారికి ఆర్థిక సహాయం చేసి రంజాన్ పండుగను నిర్వహించుకోవడం ప్రపంచ వ్యాపిత ఆధ్యాత్మిక విశేషమని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా బట్టర్ మిల్క్ పంపిణీ చేసి అభినందనలు తెలిపారు. కుల, మత, వర్ణ, వర్గ, భాష, ప్రాంతం ఏదైనా వివిధ మతాల నడుమ పరస్పర గౌరవ భావాలతో జాతీయ సమగ్రత సౌశీల్యత కలిగివుండడం వలన భారతదేశం ప్రపంచ దేశాల్లో కీర్తిమంతం కాగలిగిందన్నారు.

పిఠాపురం రోడ్డులోని ఈద్గా మైదానంకి చెందిన జెఎన్ టియు కోర్టు వ్యాజ్యాలు తొలగించి ముస్లింల సామూహిక ప్రార్థనా స్థలంగా ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు ఇవ్వాలని కోరారు.

మెయిన్ రోడ్‌లోని పెద్ద మసీదు వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రార్థనల కోసం వచ్చే సీనియర్ సిటిజన్స్ మరియు పిల్లల కోసం ప్రమాదాలు ఏర్పడకుండా వుండేందుకు జీబ్రా క్రాసింగ్ ఏర్పాటుకు సిఎం గ్రీవెన్స్ హామీ నగర పాలక సంస్థ అంగీకరించిన దృష్ట్యా కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు సత్వరంగా పనులు పూర్తి చేయించాలని ప్రత్యేక అధికారి, కమిషనర్లకు విజ్ఞప్తి చేశారు.

# క్రైస్తవ ర్యాలీకి సంఘీభావం

**- ప్రవీణ్ మిస్టరీని చేధించాలి**
**- జాతీయ సమగ్రతకు భంగం కలిగించే పరిణామాలు కూడదు**
**- పౌర సంక్షేమ సంఘం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** పగడాల ప్రవీణ్ మృతితో క్రైస్తవ ఆరాధకుల్లో ఏర్పడిన అశాంతి పట్ల భారత సమాజం ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. క్రైస్తవ సంఘాలు భానుగుడి జంక్షన్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన ర్యాలీకి సంఘీభావం ప్రకటించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన మహాజన సభలో మాట్లాడుతూ మతోన్మాదం వలన సమాజం అస్థిరత చెందుతుందన్నారు. ప్రవీణ్ మృతి చెందిన విషయం తెలిసిన క్షణం నుండి సర్వత్రా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు అనుమానాలు, సందేహాలు వున్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. హిందూ ముస్లిం క్రైస్తవ సిక్కు బౌద్ధ మతాలు వేరైనా జాతీయ సమగ్రతను పాటించే ఆదర్శ ధర్మం ఒక్కటేనన్న సత్యం గమనార్హమన్నారు. సత్యమేవ జయతేగా నినదించారు. ఎవరు ఏ దైవాన్ని, ఏ మతాన్ని ఆరాధించినా మత విద్వేషం కూడదన్నారు. మానవత్వంతోనే మతాల నడుమ జాతీయ సమగ్రత సాధ్యమన్నారు. దుష్కర్యాలతో మతాల నడుమ చిచ్చు పెట్టేవారి పట్ల ప్రభుత్వం కఠినంగా ఉండాలన్నారు. శిక్షించడానికి, వాస్తవాలు బహిరంగం చేయడానికి వెనుకాడకూడదన్నారు.

# పంచాయతీరాజ్‌లో పవన్ మార్కు పాలన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధితోనే దేశ,రాష్ట్ర అభివృద్ధి అన్న మహాత్మా గాంధీ ఆశయాల సాధన దిశగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వివిధ పథకాల ద్వారా నిధులను సేకరించి గ్రామాల రూపు రేఖలను మారుస్తున్నారని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న పంచాయతీలకు సంక్రాంతి పండుగ సందర్భంగా ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,500 కోట్లతో 3600 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను నిర్మించ డం జరిగిందన్నారు. 15వ ఆర్థిక సంఘం రెండు విడతలగా విడు దల చేసిన నిధులు రూ.2109 కోట్లు ఇతరత్రా పథకాలకు మళ్లించ కుండా నేరుగా పంచాయతీరాజ్‌కు కేటాయించి పెద్ద ఎత్తున అభి వృద్ధి పనులు చేపట్టారని అన్నారు. పంచాయతీలకు బకాయి ఉన్న స్టాంపు డ్యూటీ నిధులను కూడా విడుదల చేయించారన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకుని నాబార్డ్ నిధులు రూ.557 కోట్లతో 1202 కిలోమీటర్ల మేర గ్రామాలను అనుసంధానిస్తూ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారని అన్నారు. పవన్ మార్కు పాలనతో పంచాయతీరాజ్ వ్యవస్థ భవిష్యత్తు బంగారం కాక తప్పదని అడబాల తెలిపారు.

# పెన్షనర్స్ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

**- రాజవొమ్మంగిలో పెన్షనర్స్ నిరసన**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** పెన్షనర్స్ సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలనిరాజవొమ్మంగి లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ నిరసన కార్యక్రమం చేపట్టారు. సోమవారం స్థానిక పెన్షనర్స్ కార్యాలయంలో పెన్షనర్స్ అధ్యక్షుడు కృష్ణ వర్మ అధ్యక్షతన జనరల్ బాడీసమావేశం జరిగినది. ఈ సమావేశంలో పెన్షనర్స్ సమస్యలు, డి ఆర్ బకాయిలు తక్షణమే చెల్లించాలని పెండింగ్ డిఆర్లు మ ంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించినట్లు కృష్ణ వర్మ తెలపారు. 2025-26కు గానుసంఘ బడ్జెట్ ఆమోదించడమై నదన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్లు రాధాకృష్ణ,పోతు రాజు, సూరిబాబు, మరిడి రాజు రాజేశ్వరరావు మండలానికి చెందిన పెన్షనర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి స్వాగతం పలికిన జిల్లా అధికార యంత్రాంగం







**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం కాకినాడ పోలీస్ ప్యారెడ్ గ్రౌండ్ ఆవరణలో గల హెలిపాడ్ చేరుకున్న తెలంగాణా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జిల్లా అధికార యంత్రాంగం సాదర స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, జిల్లా ఎస్పి బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు, పోర్టు అధికారులు, ఇతర అధికారులు, నాయకులు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.

# శభాష్ పోలీస్

## - తప్పిపోయిన పాపను రెండుగంటల్లో ఇంటికి చేర్చిన పోలీసులు



**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్ :** ధవళేశ్వరం పోలీసులు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి, సి సి కెమేరాల సహాయంతో తప్పిపోయిన పాపను రెండు గంటల్లో ఇంటికి చేర్చారు. వివరాల్లో కెళితే ధవళేశ్వరం గ్రామం సున్నంబట్టి వీధికి చెందిన అల్లు రవికిరణ్ లక్ష్మమ్మ దంపతుల పెద్దకుమార్తె శ్రీదుర్గ డబ్బులు విషయంలో గొడవ జరుగుతుందే మోనన్న అనుమానంతో 500/ తీసుకుని ఈ రోజు ఉదయం 9 గంటల కు ఇల్లు వదిలి వెళ్ళిపోయింది. చుట్టుప్రక్కల ఎంత వెతికినా కనపడలేదు. వెంటనే పోలీసు స్టేషనుకి వచ్చి కంప్లైంట్ ఇచ్చారు. వెంటనే స్పందించిన తూర్పుగోదావరి ఎస్ పి. నరసింహకిషోర్. సౌతజోన్ డిఎస్పి భవ్య కిషోర్‌లు ధవళేశ్వరం సి ఐ టీ గణేష్ ఎస్ ఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందిని నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి సిసి కెమేరాల సహాయంతో కేవలం రెండు గంటల్లో పాప ఆచూకీ రాజ మండ్రి శ్యామల సెంటర్ నందు కనుక్కొని తల్లితండ్రుల చెంతకు చేర్చారు. ఈ విషయంలో చొరవచూపిన సిఐ టి.గణేష్ మరియు ఎస్ఐ క్రాంతి కుమార్ పోలీస్ సిబ్బందినీ ఎస్పి, డీఎస్పీ అభినందించారు.

# సామర్లకోటలో శాంతియుత నిరసన ర్యాలీ



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** క్రైస్తవ ప్రసంగీకులు, ప్రముఖ డిబేటర్ ప్రవీణ్ పగడాల మృతిపై ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ క్రైస్తవలోకం కథం తొక్కింది. ప్రముఖ దైవజనులు ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిపై న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సామర్లకోట మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సామర్లకోట పట్టణంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక సిబిఎం సెంటినరీ హై స్కూల్ గ్రౌండ్ నుంచి వేలాది మంది క్రైస్తవ ప్రజలతో ప్రారంభించిన ఈ శాంతియుత ర్యాలీ బ్రౌన్ పేట సెంటర్, పాత పోలీస్ స్టేషన్ సెంటర్, పెన్షన్ లైన్ మీదుగా మెహర్ కాంప్లెక్స్, మఠం సెంటర్ మీదుగా, స్టేషన్ సెంటర్ గడియార స్తంభం వరకు ఈ శాంతియుత ర్యాలీ కొనసాగించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్న నేపథ్యంలో ఆయన మృతి కేసును సిబిఐకి అప్పగించాలని, క్రైస్తవులపై దాడులను అరికట్టాలని, మత చాందస్సు వాదులను అరికట్టాలని, దేశంలో మత స్వాతంత్ర హక్కును స్వేచ్ఛగా అనుభవించేలా చూడాలని డిమాండ్ చేస్తూ నినాదాలు ఇచ్చారు. ప్రతి సెంటర్లో కొద్ది నిమిషాల పాటు ప్రదర్శనను ఆపి హతులు ప్రవీణ్ పగడాల మరణానికి నివాళులర్పిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. చివరగా స్టేషన్ సెంటర్లోని గడియార స్తంభం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శనను నిర్వహించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సరైన న్యాయం చేయకుంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేయనున్నట్టు నాయకులు హెచ్చరిస్తూ దీనిపై త్వరలోనే కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ఈ నిరసన ప్రదర్శనలో సామర్లకోట మండల పరిధిలోని 110 చర్చిలకు చెందిన ఐదువేలకు పైబడి క్రైస్తవ ప్రజలు పాల్గొనగా పట్టణ వీధులు క్రైస్తవులతో సందడిగా మారింది. ఈ నిరసన కార్యక్రమంలో మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ టీ బ్లెస్సింగ్, కార్యదర్శి జి జయబాబు, కోశాధికారి ఏళ్ళ కరుణకుమార్, నాయకులు ఎంఎ జేమ్స్, ఆర్ లాజరస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్, డాక్టర్ ఎం సాల్మన్ రాజు, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు సల్లూరి కళ్యాణ్, మడికి సోనియా, సైలాస్, తిమోతి, డా.పి ఆనంద్ బాబు, బెంజిమెన్, ఎ.చంటి, బి కిరణ్ కుమార్, గొల్లపల్లి కిరణ్ బాబు, అన్ని చర్చిలో దైవజనులు, వేల సంఖ్యలో క్రైస్తవ ప్రజలు, ఏఐసీసీ నాయకులు, టౌన్ క్రిస్టియన్ యూత్ నాయకులు ఎం డి వి ప్రసాద్, పి చిట్టిబాబు, ఎ రాధాకృష్ణ, సభ్యులు, గాస్పల్ మ్యూజిక్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రేమ, శాంతికి చిహ్నమే రంజాన్



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** తపవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా మండలంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కమ్మిరెడ్డి పాలెం వద్ద జామియా మసీదు, మార్కెట్ వీధిలో మజీద్ జూబేర్ వానపల్లి, పలివేల గ్రామాలలో ఉన్న మసీదులలో మత గురువులు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. నూతన వస్త్రాలు ధరించి చిన్నపెద్ద తారతమ్యం లేకుండా ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదరభావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉంటారని తెలిపారు. చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు.

## జర్నలిస్టును పరామర్శించిన ప్రెస్‌క్లబ్ సభ్యులు



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** సీనియర్ పాత్రికేయులు చొల్లంగి అప్పాజీ మాతృమూర్తి యోగిని ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను అమలాపురం ప్రెస్‌క్లబ్‌సభ్యులు పరామర్శించారు. అప్పాజీని పరామర్శించినవారిలో అమలాపురం ప్రెస్‌క్లబ్ సభ్యులు కొండేపూడి సత్యనారాయణ, కుడుపూడి సుబ్బారావు, గుత్తుల రమణమూర్తి, చొల్లంగి సత్యప్రసాద్, పెయ్యల వెంకటేశ్వర రావు, కోరుమిల్లి రాము, విజయకుమార్, శీలం సుబ్రహ్మణ్య, కుడుపూడి సత్యనారాయణ, చప్పిడి సుబ్రహ్మణ్యం, బూల శామ్యూల్, వాకపల్లి వెంకటేశ్వరరావు, ఊటాల చిరంజీవి, నిమిషకవి, సాయి ప్రసాద్, దొమ్మేటి వెంకట్, ఆసు భరత్, జనసేన పార్టీ నాయకులు సుధా చిన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రత్యేక నమాజ్ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వనమాడి






**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ ఈద్గా మైదానంలో జరిగిన రంజాన్ ప్రత్యేక నమాజ్ కార్యక్రమానికి కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు.

సోమవారం ఉదయం జరిగిన ఈ నమాజ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలందరికీ మంచి జరగాలని కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆకాంక్షించారు. సోమవారం కాకినాడ ఈద్గా మైదానంలో జరిగిన నమాజ్‌లో పాల్గొన్న కొండబాబు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముస్లింల సమస్యలను అల్లా తీరుస్తాడు అన్నారు. ముస్లిం సోదరులు కోరిన కోర్కెలను అల్లా నెరవేర్చాలని ఆకాంక్షించారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణా శిబిరం ప్రారంభం



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కుట్టు మిషన్ జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ శిబిరం ప్రారంభించారు, కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సత్తి సుబ్బన్న రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తూ ట్రస్ట్ స్థాపించి ఏడు సంవత్సరాలు పూర్తి అయింది అని, గత ఏడు సంవత్సరాలుగా పేద విద్యార్థుల కు బాస్కెట్బాల్ క్రీడలో ఉచిత శిక్షణ ఇస్తూ, హాస్టల్ వసతి కల్పిస్తూ ఎంతోమంది ని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చి దిద్దుతూ,మార్టేరు గ్రామంలో ఎప్పుడు ఏ క్రీడా పోటీలు నిర్వహించినా క్రీడాకారులకు వ్యాయామ ఉపాధ్యాయులకు వసతులు కల్పిస్తున్నామని, ఉచిత వైద్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. దీనికి అంతకు కారణం నన్ను వెన్నంటే ఉండి నడిపిస్తున్న నా ప్రాణ స్నేహితుడు, ట్రస్ట్ చీఫ్ పాట్రన్ అయిన ఖండవల్లి కిషోర్ యూఎస్ఏ,నా తోటి ట్రస్ట్ సభ్యులు సోమారెడ్డి, సత్తి పండు,రామారెడ్డి, మురళి శ్రీనివాసరెడ్డి,చింత రామకృష్ణ, అంతకు ముందు ముఖ్య అతిథి, వ్యాపార వేత్త గూటాల కనక రాజు ఉచిత కుట్టు మిషన్ జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ శిబిరం ప్రారంభించారు.

ఆయన మాట్లాడుతూ చిన్న నాటినుండి సుబ్బన్న రెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ తను ఇప్పుడు ఉన్న స్థాయికి చేరుకోవడానికి ఎంత కష్టపడవలసి వచ్చిందో తెలియ చేస్తూ కష్టపడితే ఫలితం దానంతట అదే వస్తుంది అని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జిల్లా రెడ్డి సేవా సంఘం కార్యదర్శి గుడిమెట్ల లక్ష్మణ రెడ్డి, వివేకానంద స్కూల్ అదినేత గుడిమెట్ల రామారెడ్డి, మానవత మండల ప్రెసిడెంట్ కర్రి కృష్ణా రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసుల మురళీకృష్ణ, జిల్లా కన్వీనర్ కొత్త సత్యనారాయణమూర్తి, రీజినల్ చైర్మన్ బాణాల శ్రీనివాసరావు, కుట్టు మిషన్ జ్యూట్ బ్యాగ్ తయారీ టీచర్స్, భాగ్యలక్ష్మి, భవ్య, సత్యవతి శిక్షణ కోసం సుమారు 50 మంది స్థానిక మహిళలు వచ్చారు. ముఖ్య అతిథి గూటాల కనకరాజు,మానవత అధ్యక్షుడు కర్రి కృష్ణా రెడ్డి,ట్రస్టు సభ్యులు గుడిమెట్ల లక్ష్మణ రెడ్డి,మానవతా సభ్యుల కొత్త సత్యనారాయణ మూర్తి, మానవత రీజనల్ చైర్మన్ బాణాల శ్రీనివాసరావు, మానవతాకార్యదర్శి శ్రీనివాసుల మురళీకృష్ణ ప్రసంగించారు.

## నేషనల్ ప్రతిభా పురస్కార్ అవార్డుకు ఎంపికైన హిందీ ఉపాద్యాయురాలు భవాని



**కైకలూరు,మేజర్‌న్యూస్:** మండవల్లి చిన్న ఆగ్రహం గ్రామానికి చెందిన కిలాడి శ్రీనివాసరావు, జ్యోతిల కుమార్తె భవాని శ్రీ చైతన్య హైస్కూల్‌లో హిందీ టీచర్‌గా పని చేస్తున్నారు, ఏప్రిల్. 14 డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా డా.బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ప్రతిభా పురస్కార్ అవార్డు కి ఎంపికైనట్లు తెలియజేశారు, ఈ అవార్డు సదరన్ ప్రయివేటు టీచర్స్ లెక్చరర్ అసొసేషియన్ ఆద్వర్యంలో ఎప్రిల్ 13న ప్రముఖులు చేతులమీదుగా పురస్కార అవార్డు అందుకోను న్నారు.ఈ సందర్భంగా శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, రాజకీయ నాయకులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## బేడ, బుడగలను ఎస్సీ జాబితాలో చేర్చడం పట్ల హర్షం



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో బేడ,బుడగ కులస్థులను ఎస్.సి జాబితాలో చేరుస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూఆ వర్గాలకు చెందిన సంఘ జిల్లా అధ్యక్షులు ఇంగువ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ని ప్రత్యేకంగా కలిసి, పూలమాలలతో సత్కరించారు. బేడ, బుడగ కులస్థులను ఎస్. సి జాబితాలో చేర్చుడంపై ప్రకటన పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఎమ్మెల్యే నాయకర్ ద్వారా ప్రత్యేకంగా ధన్యవాద ములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేడా, బుడగ సంఘం సభ్యులు కుమారి జయరాజు, టేకు నర్సింహాస్వామి, ప్రసాదం దుర్గారావు, కుమారి శ్రీను, వైరంగం బోడియ్య, నాయుడు, చిన్న శ్రీను, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కామినేని





**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ముదినేపల్లి మండలంలో వడాలి , చినకామనపూడి, పెదకామనపూడి, చిగురుకోట గ్రామాల్లో సిసి రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేసినట్లు వివరించారు.ఎన్డీఏ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ,మండల పార్టీ అధ్యక్షులు చల్లగుల్ల శోభనాద్రిచౌదరి , జనసేన మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకయ్య,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ , బిజెపి మండల పార్టీ అధ్యక్షురాలు సత్యవోలునాగలక్ష్మి ఎన్డీఏ నాయకులు బొర్ర చలమయ్య , దావు నాగరాజు , చలసాని జగన్మోహన్రావు , కొత్తూరి విఠల్ , యర్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంఎంసి చైర్మన్ 'మామిళ్ళపలి'కి 'దాసరి' శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్‌గా నియమితులైన మామిళ్ళపల్లి పార్థసారథిని పూల మొక్కతో అభినందించి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి,ఎపి మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) విజయానికి అంతర్గతంగా నిరంతరం శ్రమించి ఆయనకి ఘనవిజయం చేకూర్చిన వ్యక్తికి ఎఎంసి చైర్మన్ పదవి ఇవ్వడం ఆనందింపదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పెదకం శెట్టి దాలి రాజు,కృష్ణ, ఎం గంగాధర్ రావు, గొల్ల బాబ్జి,తదితరులు పాల్గొన్నారు.

## మీకు అండగా ఉంటాను.. ఎమ్మెల్యే డాక్టర్ కామినేని



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** కైకలూరు ట్రావెల్స్ బంగ్లా వద్ద శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్‌ని కలిసిన కైకలూరు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు. ఇటీవల వారు ఎదుర్కొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు మీ ఉద్యోగాలు మీకే ఉంటాయి మీ మీద వివక్ష తగదని మీ విషయం సర్పంచ్ తో, ఉన్నతాధికారులతో మాట్లాడి మీకు న్యాయం చేస్తానని రాబోయే రోజుల్లో కూడా మీకు ఎలాంటి కష్టం వచ్చిన నాకు తెలియజేయండి అని నేను మీ అందరికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై ఉన్నత స్థాయి న్యాయవిచారణ చేయాలి : క్రైస్తవ సంఘాలు





**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద రోడ్డు పక్కన పాస్టర్ ప్రవిణ్ పగడాల మృతదేహాన్ని స్థానికులు గుర్తించారని కాని ఆరోజు నుండి ఆయన రోడ్డు ప్రమాదంలో ప్రవీణ్ మృతి చెందలేదని,అనుమానాలు ఉన్నాయని ఇది హత్యేనని పాస్టర్లు, క్రైస్తవ నాయకులు, అభిమానులు, దళిత,ప్రజా సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగారు.సోమవారం సాయంత్రం 4 గంటలకు మార్టేరు జంక్షన్ (నర్సాపురం – నిడదవోలు హైవే)లో ఆచంట నియోజకవర్గ స్థాయిలో యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ మృతిపై రోజుకు ఒక రకంగా మీడియాలో వస్తున్న కథనాలకు నిరసన తెలియజేస్తూ, పాస్టర్ ప్రవీణ్ మరణంపై ఉన్నత స్థాయి న్యాయవిచారణ కోరుతూ, క్రైస్తవులపై, చర్చిలపై దాడులను నివారించి దోషులకు కఠిన శిక్షలు వేయాలని ప్రజా,దళిత సంఘాల సహకారంతో పెద్ద ఎత్తున మహిళలు, యవనస్తులు, క్రైస్తవ అభిమానులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్స్ పాలపర్తి రాజకుమార్, పలివెల ప్రేమ్ కుమార్, గెడ్డం శామ్యూల్ జాన్సన్, కొడమంచిలి డేవిడ్, తిమోతి రాజు,బిషప్ బెనర్జీ,బొడ్డు దేవిడ్రాజు,గుత్తుల సాల్మన్ దొర,మోజెస్,మాల మహానాడు రాష్ట్ర నాయకులు నన్నేటి పుష్పరాజ్, దళిత నాయకులు ఉన్నమట్ల మునిబాబు, యాదాల రవిచంద్ర, కమ్యూనిస్టు నాయకులు కేతా గోపాలం,శర్మ, సుబ్బరాజు, ఎస్సీ విజిలెన్స్ కమిటీ సభ్యులు చవ్వాకుల భరత్,టిడిపి నాయకులు వెలగల మల్లి, వైఎస్ఆర్సిపి నాయకులు, విప్పర్తి ప్రభాకర్, పోతుమూడి రామచంద్ర తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మాట్లాడగా, వేలాదిగా పాస్టర్లు, విశ్వాసులు, యవ్వనస్తులు, క్రైస్తవ అభిమానులు, ప్రజాసంఘాలు, దళిత సంఘాలు మద్దతు ప్రకటించారు

## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ప్రభుత్వవిప్ నాయకర్



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మేదర్లవంతెన వద్ద,శ్రీ కోదండ రామాలయం ఆలయ విగ్రహ ప్రతిష్ట,అన్నసంతర్పణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. సోమవారం జరిగినఈ కార్యక్రమం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పలువురు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరుల హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధం





- ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ముస్లిం సోదరుల హక్కుల సాధన కోసం పోరాటాలు చేసేందుకు కూడా తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే బడేటి చంటి భరోసా ఇచ్చారు. ఈ విషయంలో ఎంతకైనా వెనకాడేది లేదంటూ వ్యాఖ్యానించారు. ఏలూరు పాతబస్టాండ్ సమీపంలోని కర్బలా మైదానంలో అంజుమన్ - ఎ - ముహాఫిజుల్ ఇస్లాం ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు ముస్లిం సంప్రదాయం ప్రకారం మతపెద్దలు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ముస్లిం సోదరులతో పాటూ ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ముస్లిలంకు అండగా ఉండేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. ముస్లిం సోదరుల హక్కుల సాధించిపెట్టేందుకు పోరాటాలు చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానంటూ పేర్కొన్న ఎమ్మెల్యే చంటి. ఈ విషయంలో అవసరమైతే తన పదవిని త్యాగం చేసేందుకు కూడా వెనుకాడేది లేదంటూ వ్యాఖ్యానించారు. హిందూ, ముస్లింలు అన్న దమ్ముల్లా కలిసికట్టుగా ఉండేందుకు అవసరమైన సుహృద్భావ వాతావరణం ఎప్పుడూ ఉంటుందని, ఒకరికొకరు పరస్పరం సహాయ, సహకారాలు అందించుకుంటూ సోదరభావంతో మెలగాలని ఎమ్మెల్యే చంటి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, కో- ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, తిరుపతన్న రాజేష్ ముస్లిం మత పెద్దలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి, జబి ఉల్లా ఎండి సులేమాన్, అస్లాం షరీఫ్, రాజా అహ్మద్, ఎండి ఇక్బాల్, అంజాద్ బాషా, షేక్ జావిద్ మారం అను, ఎండి జానీ కార్పొరేటర్ ఇలియాస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

- ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పల నాయుడు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రంజాన్ పండుగ ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని సోమవారం రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అతి పవిత్రమైన ఈపండుగ లౌకిక వాదం, మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వంతోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యం అవుతుందని,ఆ దిశగా ప్రభుత్వం రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాభివృద్ధి పథకాలు రూపొందించిందని వెల్లడించారు.ఆ అల్లాహ్ ఆశీర్వాదాలతో ముస్లిం సోదరులు తలపెట్టిన ప్రతి పని విజయవంతం కావాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆయన ఆకాంక్షించారు. శాంతి పరస్పర సహకారం ఐక్యమత్యంతో జరుపుకునే పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## క్రమశిక్షణ,దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్



పెదపాడు,మేజర్ న్యూస్ : క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం. ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యం ఉన్న రంజాన్ వేడుకలను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం, వట్లూరు నందు నిర్వహించడం జరిగింది. ప్రత్యేక వంటకంగా పిలువబడే షీర్ ఖుర్మాను ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి విద్యార్థులకు తినిపించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనం అని,విద్యార్థులను కూడా అదే దిశగా మనం ముందుకు నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి



తణుకు,మేజర్ న్యూస్ : కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు వ్యతిరేకంగా బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా నరేంద్రమోడీ ప్రభుత్వం ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు కోరుతూ మే 20 న కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుపతలపెట్టిన దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని తణుకు ఏపీ సీడ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు,ఐఎఫ్‌టియూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు పిలుపు నిచ్చారు. సోమవారం తణుకు వంక సత్యనారాయణ సురాజ్యభవన్ నందు జరిగిన ఏపీ సీడ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశానికి భీమారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులను కట్టు బానిసలను చేయడమే కాకుండా జీవించే హక్కును హరించి వేస్తాయన్నారు. దినానికి 8 గంటల పని తీసేసి 10 గంటలు పెట్టడం,యూనియన్‌లు పెట్టుకునే హక్కు నిరాకరించడం, కనీస వేతనాలు అడిగే హక్కు లేకుండా చేయడం లాంటి కార్మిక వ్యతిరేక విధానాలు లేబర్ కోడ్ ల ద్వారా అమలుకు పూనుకోవడం కార్మిక వర్గానికి తీరని ద్రోహం తలపెట్టడం తప్ప మరొకటి కాదన్నారు.ఈ సమావేశానికి ఏపీ సీడ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సావారపు దేవీ, పిండి సత్యవతి, వలవల అరుణకుమారి,పట్టపు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ నెహ్రూకు ఆడియో విజువల్ సూపర్వైజంగా పదోన్నతి



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లా సమాచార శాఖ భీమవరం కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సిహెచ్ శ్రీనివాస నెహ్రూకు ఆడియో విజువల్ సూపర్వైజర్‌గా పదోన్నతి కల్పించి ఏలూరు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయానికి బదిలీ చేస్తూ విజయవాడ సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకు లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం 31వ తేదీ న భీమవరం కార్యాలయం విధులు నుండి రిలీవ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డిపిఆర్‌ఓ టి.నాగేశ్వరరావు,సి హెచ్ శ్రీనివాస్ నెహ్రూను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. శ్రీనివాస్ నెహ్రూ ఆడియో విజువల్ సూపర్వైజర్‌గా పదోన్నతి పొందడం పట్ల ఏపీఆర్ఓ కె.సత్యనారా యణరాజు, రికార్డ్ అసిస్టెంట్ డి.సోమరాజు,ఫోటోగ్రాఫర్ పివై.రత్నాకర్, సిబ్బంది పి.వీరభద్రం, జె.రాజేష్ బాబు అభినందనలు తెలిపారు.

## కోడి వ్యర్థాలు సరఫరా చేస్తున్న వాహనం సీజ్



పెదపాడు,మేజర్ న్యూస్ : నూజివీడు డిఎస్పి కెవివిఎన్ వి ప్రసాద్,పెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఆదేశాలపై పెదపాడు ఎస్ఐ కట్టా శారదా సతీష్ పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి వ్యర్థాలు అక్రమ రవాణాపై దృష్టి పెట్టారు. సోమవారం ఉదయం ఎస్ఐకి రాబడిన సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహించారు. పెరికిడు రోడ్ భారత్ బెంజ్ ఏపి 39 టిజెడ్ 5455 వాహనంలో కోడి వ్యర్థాలు కలిగి ఉన్న లారీని సీజ్ చేశారు. వాహన డ్రైవర్,వాహన యజమాని,చేపల చెరువు యజమాని పై కేసును నమోదు చేసి కోడి వ్యర్థాలను ధ్వంసం చేయడం జరిగిందని ఎస్ఐ శారద సతీష్ తెలియజేశారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణ కోరుతూ మల్లవరంలో ర్యాలీ



**నరసాపురంరూరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 25న రాజమండ్రిలో మృతి చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణం పై పలుఅనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, హైకోర్టు జడ్జిచే విచారణ జరిపించాలని కోరుతూ మండలంలోని మల్లవరం గ్రామంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం రాత్రి క్రైస్తవ సంఘాలు, అంబేద్కర్ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు క్రైస్తవ పెద్దలు మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొంతమంది మతోన్మాద శక్తులు క్రైస్తవులపై దాడులు చేస్తున్నారని ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నో వేల మందిని తన ఉపన్యాసాలతోమంచి వ్యక్తులుగా తయారుచేసిన పాస్టర్ ప్రవీణ్ మృతి చెందటం బాధాకరమన్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తే పలు అనుమానాలు వస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై లోతైన దర్యాప్తు చేయాలని వారు కోరారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వస్తున్నాయని, ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి పాస్టర్ ప్రవీణ్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని పాస్టర్ కుటుంబానికి న్యాయం చేయాలని, నిజాలను వెల్లడించాలని నినాదాలు చేశారు.

# నృత్యకారుడు ప్రసాద్‌కు విశ్వగురు వరల్డ్ రికార్డ్ ఉగాది పురస్కారం



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోటకు చెందిన అంతర్జాతీయ కూచిపూడి నృత్యకారుడు అలమండ ప్రసాద్ అత్యంత ప్రాధాన్యత గల విశ్వ గురు వరల్డ్ రికార్డ్ -2025 ఉగాది పురస్కారం ను అందుకున్నారు. కాకినాడ లో విశ్వగురు వరల్డ్ రికార్డ్ ఉగాది పురస్కారాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా చేపట్టారు. పిఠాపురం నాకు చెందిన శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా ముఖ్యఅతిథిగా పాల్గొ ని ఉగాది పురస్కారం ను కూచిపూడి లో అంతర్జాతీయంగా రాణిస్తున్న అలమండ ప్రసాద్ కు చేసేసాను బహుకరించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమర్ అలీషా మాట్లాడుతూ శాంతి సహనం కోల్పోవడం ద్వారా మానవ జీవితంలో ఎన్నో అనర్ధాలు దారితీస్తాయన్నారు. ఈ రెండింటి వల్ల సమస్యలకు మూల కారణంగా ఉంటుందని ఆయన అన్నారు. 2025 ఉగాది పురస్కాలను ఆయా రంగాల్లో నిష్ణాతులైన తనతో పాటు సుమారు 25 మందికి ఉమర్ అలీషా, విశ్వ గురు ఫౌండేషన్ సీఈవో సత్యవోలు రాంబాబుల ఆధ్వర్యంలో అందజేశారు అన్నారు. ఈ సందర్భంగా ఉమర్ అలీషా మాట్లాడుతూ సమాజం వినాశనం వైపు కాకుండా వికాసం వైపు వెళ్లాలని సూచించారు. మానవ సేవే మాధవ సేవ అని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని అలాగే పకృతిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ఏడాదికి మూడు మొక్కలను నాటాలని చెప్పారు. కష్టాన్ని అధిగమించి సాగితే విజయాలు వస్తాయని ఉమర్ ఆలీషా చెప్పారు. ప్రతి ఒక్కరూ సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకుని ఆయా రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలు అందుకోవాలని అభిలాషించారు. ఈ సందర్భంగా ఉగాది పురస్కారం అందుకున్న నృత్యకారుడు అలమండ ప్రసాద్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సినీ డైరెక్టర్ వీర శంకర్, ఈవెంట్ చైర్మన్ సుందరపల్లి గోపాలకృష్ణ, పైడికొండల కిషోర్ కుమార్, కేవివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉసులుమర్రులో పెట్రోల్ బంకు ప్రారంభించిన మంత్రి దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ఉసులుమర్రు గ్రామంలో మార్చి 31వ తేదీ సోమవారం మట్టావారి నూతన హెచ్పి ఫిల్లింగ్ స్టేషన్‌ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృ తిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్. ఈ కార్యక్రమంలో పెరవలి మండలానికి చెందిన కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సామర్లకోటలో రంజాన్ వేడుకలు



సామర్లకోట, మేజర్ న్యూస్ : మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని, అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కూడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లు పేర్కొన్నారు. ముస్లింల పవిత్ర పండగ రంజాన్ పురస్కరించుకుని సామర్లకోట సిబిఎం సెంటర్ సమీపాన సోమవారం ఉదయం నుండి ప్రత్యేక ప్రార్థనలను ఏర్పాటు చేయగా సామర్లకోట పరిసర ప్రాంతాల్లో మసీదుల నుంచి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు హాజరై ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ ప్రత్యేక ప్రార్థనలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చినరాజప్ప కూడా చైర్మన్ రామస్వామి హాజరై మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులంతా పండగ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘ నాయకులు, టిడిపి జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉమ్మడి కుటుంబాల ఆవశ్యకతను చాటిన "బంధాల బరువెంత "

**- అందరిని అలరించిన సాంఘిక నాటిక ప్రదర్శన**



**అనపర్తి, మేజర్‌న్యూస్ :** మానవ సంబంధాలకు విలువ లేకుండా పోతున్న నేటి రోజుల్లో ఉమ్మడి కుటుంబాల ఆవశ్యకతను చాటి చెబుతూ సందేశాత్మకంగా సాగిన బంధాల బరువెంత నాటిక అద్యంతం ఆకట్టుకుంది. పొలమూరు డిఎన్‌ఆర్ గ్రౌండ్స్ లో శ్రీ శారదా సంగీత కళానికేతన్ ఆధ్వర్యంలో సాంఘిక నాటిక ప్రదర్శన నిర్వహించారు. గ్రామానికి చెందిన సీనియర్ కళాకారుడు తాడి సుబ్బారెడ్డి దర్శకత్వం లో చెలికాని వెంకట్రావు రచించిన ఈ నాటిక లో పాత్రధారులు తమ నటనతో అహుతులను రంజింపజేశారు. ముఖ్యంగా పార్వతీశం పాత్రలో సుబ్బారెడ్డి నటన నాటికకి మరింత వన్నె తెచ్చింది. ఉమ్మడి కుటుంబంలో కొడుకులు, కోడళ్ళు, మనవలు తో ఆప్యాయంగా జీవించే ఒక ఉమ్మడి కుటుంబంలో చిన్న కోడలు ప్రవర్తన కారణంగా వారు కుటుంబాన్ని వీడి నగరానికి వెళ్లిపోవడం తో నాటిక ఆరంభమవుతుంది. ఈ క్రమంలో తండ్రికి అనారోగ్యం కలగడం, వ్యవసాయం లో నష్టాలు రావడం తో పెద్ద కొడుకు అన్ని విధాలా ఇబ్బందులు పడుతున్నా, నగరంలో ఉన్న చిన్న కోడలు ఏ విధంగా సహాయం చేయకుండా మానవత్వం చూపకపోవడం వంటి సన్నివేశాలు కన్నీళ్లు పెట్టిస్తాయి. తమ్ముడు కష్టాల్లో ఉన్నాడని మరదలు చెప్పిన మాటలకు పొలం అమ్మి డబ్బులు సాయం చేసే అన్నయ్య, చిన్న కోడలు ప్రవర్తన చూసి బాధ పడి ఆమెకు బుద్ధి చెప్పే పాత్రలో ఆమె తండ్రి చేసిన ప్రయత్నం అందరూ కలిసి ఉండటం వల్ల మానవీయ బంధాలు మరింత బలపడతాయని సందేశాన్ని అందించింది నాటిక. పార్వతీశం పాత్రలో తాడి సుబ్బారెడ్డి, పార్ధసారధిగా చేవలి శ్రీనివాస్,జనార్ధన్ గా కే. రామారెడ్డి, రైతుగా పి. శ్రీనివాసరావు, శివరావు గా సత్తిబాబు,సీతగా టి. శ్రీలేఖ, పావనిగా ఎస్, సుజాత రెడ్డి తమ పాత్రలకు జీవం పోశారు. ప్రదర్శనను సొసైటీ మాజీ చైర్మన్ సత్తి వీర రాఘవరెడ్డి, మల్లిడి నాగిరెడ్డి పర్యవేక్షించగా, తాడి శ్రీనివాస్ రెడ్డి, తాడి నాగిరెడ్డి, తాడి సత్యనారాయణ రెడ్డి, నల్లమిల్లి కొండబాబు సహకారం అందించారు. అనంతరం కళాకారులను ఘనంగా సత్కరించారు.

## రెండవ రోజు సిఆర్‌సి కళాపరిషత్ నాటికల పోటీలు





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** సినిమా రంగానికి తల్లి లాంటి నాటక రంగం ఊపిరి పోయాలనే ఉద్దేశంతో నాటికల ను ప్రోత్సహించే విధంగా రావులపాలెం సిఆర్‌సి పోటీలను గత 25 సంవత్సరాల నుండి నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా నాటక పరిషత్ వైభవం తగ్గకుండా తన వంతు కృషి చేస్తుంది. దానికి ప్రజలు కూడా భారీగా తరలివచ్చి తిలకించడం విశేషం. ఈ పోటీలు సోమవారం స్వేచ్ఛ, బ్రహ్మ స్వరూపం, ఇది రహదారి కాదు ప్రదర్శింపబడ్డాయి. పోటీలకు సిఆర్‌సి నాటక కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు, ప్రముఖ సినీ ఆర్టిస్ట్ తనికెళ్ల భరణి తో గౌతమ్ రాజు, గుండు సుదర్శన్, ప్రవీణ్, జోగి నాయుడు, నైన, నెల్లూరు హరిబాబు, సారిక, రామచంద్రరావు, ఆర్టిస్టులు ఆదివారం రాత్రి పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ఫీజు వసూల్లో ముందంజ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్:** జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఫీజు వసూలులో పెద్దాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ముందంజ. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఫీజుకు సంబంధించి 2024-25 కు 10.89. లక్షలు టార్గెట్ గా ఇవ్వగా,10.94 లక్షల 19 వేలు వసూలు చేసినట్లు వ్యవ సాయ మార్కెట్ కమిటీ ఇన్చార్జ్ కార్యదర్శి తోట శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఔట్సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీలోకి భారీగా చేరికలు

**- పార్టీ కార్యక్రమాలకు ఆకర్షితులై చేరామని వెల్లడి**



**తొండంగి, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం బెండపూడిలో తెలుగుదేశం పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతుంది. తుని మండలం తేటగుంట క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సమక్షంలో తొండంగి మండలం బెండపూడి గ్రామానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. సీనియర్ నేత యనమల రాజేష్, మాజీ సర్పంచ్ సాధనాల నూకరాజు ఆధ్వర్యంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి టీడీపీ తీర్థం తీసుకున్నారు. బెండపూడి గ్రామానికి చెందిన ముప్పిడి మోసా, కాకడ సింహాచలం, మురమల్ల వినోద్, ఇందుగపల్లి సత్తిబాబు, తుమల్లపల్లి సన్యాసిరావు, మసిరపు రమణమ్మ, చిలికోటి గూడిపమ్మ, ముప్పిడి మరియమ్మ, తుమ్మలపల్లి సింహాచలం, వల్లూరి రాజమ్మ తదితరులతో సహా హరిజనవాడకు చెందిన వందమంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ యనమల పసుపు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి నిస్వార్థ సేవలు అందించే వారికి సముచిత గుర్తింపు లభిస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బూసాల శ్రీనివాసరావు, కోరుకొండ శివప్రసాద్, టీవీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.